క్లుప్తంగా

నేడు గడప గడపకూ....

నల్లచెరువు: సచివాలయం-2 పరిధిలోని దేవరింటి పల్లి, కుంట్లవారి పల్లి, ప్యాయలవారి పల్లి గ్రామాలలో బుధవారం ఎమ్మెల్యే డాక్టర్ పీవీ.సిద్దారెడ్డి ఆధ్వర్యంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపీపీ రమణారెడ్డి తెలిపారు.

ఆయా పోస్టుల భర్తీకి దరఖాస్తులు

ముదిగుబ్బ: మండల పరిధిలోని ఏబిపల్లి, ఎస్.బండ్లపల్లి, రాఘవపల్లి గ్రామాల్లో 3 అంగన్వాడీ ఆయా పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసినట్లు సీడీపీఓ వరలక్ష్మి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాఘవపల్లిలో ఎస్సీ, ఏబిపల్లిలో ఓసీ, ఎస్.బండ్లపల్లిలో బీసీ-బికి రిజర్వ్ అయినట్లు పేర్కొన్నారు. రిజర్వేషన్ అర్హత ఉండి పదో తరగతి ఉత్తీర్ణత సాధించిన వారు దరఖాస్తు చేసుకోవాలన్నారు.

నివాళులర్పించిన ఎమ్మెల్యే

నల్లమాడ: నీరాలవంకతండాకు చెందిన కే.లక్ష్మీనాయక్(55) క్యాన్సర్‌తో సోమవారం మృతిచెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి అదే రోజు తండాకు వెళ్లి లక్ష్మీనాయక్ భౌతికకాయంపై పూలమాల వేసి నివాళులర్పించారు. మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి అంత్యక్రియల కోసం ఆర్థికసాయం అందించారు. అదేవిధంగా నరాల సంబంధిత వ్యాధితో బాధపడుతున్న కుళ్లాయినాయక్‌ను ఎమ్మెల్యే పరామర్శించారు. రెడ్డిపల్లి సర్పంచ్ ప్రసాద్, వైస్ ఎంపీపీ కే.సూర్యనారాయణ, వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ రఘునాథరెడ్డి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పొరకల రామాంజనేయులు పాల్గొన్నారు.

క్రీడాకారిణికి అభినందనలు

బత్తలపల్లి: ప్రొద్దుటూరులో జరిగిన స్కూల్ గేమ్స్ అండర్- 14 బాల్ బాడ్మింటన్ టోర్నీలో ప్రతిభ చూపి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన రామాపురం ఉన్నత పాఠశాల విద్యార్థిని మౌనికను సర్పంచ్ బండి సరస్వతి, ప్రధానోపాధ్యాయులు శ్రీరాములు, పీడీ లక్ష్మీనారాయణ మంగళవారం అభినందించారు. వైఎస్సార్‌సీపీ నాయకులు బండి వీరనారప్ప పాల్గొన్నారు.

వేమన శతకం పుస్తకాల వితరణ



పుస్తకాలు అందిస్తున్న కల్లూరి బాలయల్లారెడ్డి

గాండ్లపెంట: వైఎస్సార్ జిల్లాకు చెందిన విశ్రాంత ప్రధానోపాధ్యాయులు, రచయిత కల్లూరి బాలయల్లారెడ్డి వేమన శతకం పుస్తకాలను వితరణ చేశారు. ఈమేరకు మంగళవారం ఎంఈఓ కార్యాలయంలో ఎంఈఓ క్రిష్టానాయక్‌కు వేమన జీవిత చరిత్ర(అక్షర జ్ఞాన సత్యాలు), సుమతీ శతకం పద్యాలు(అక్షర జ్ఞాన దీపాలు) పుస్తకాలను వితరణ చేశారు. అన్నమయ్య జిల్లా రాయచోటి విశ్రాంత డీవైఈఓ నాగమునిరెడ్డి పాల్గొన్నారు.

నేడు మండల సమావేశం

బత్తలపల్లి: ఎంపీపీ గుర్రం వనజ అధ్యక్షతన బుధవారం ఎంపీడీఓ కార్యాలయంలో మండల సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ సాయి మనోహర్ తెలిపారు.

భూ రీసర్వే రిపోర్టు సిద్ధం చేయండి

బత్తలపల్లి: మండలంలో జరుగుతున్న భూ రీసర్వేపై, రైతులకు ఇవ్వాల్సిన అసైన్‌మెంట్ భూముల వివరాల రిపోర్టును సిద్ధం చేయాలని తహసీల్దార్ యుగేశ్వరిదేవి వీఆర్‌ఓలను ఆదేశించారు. మంగళవారం ఆమె వీఆర్‌ఓలతో మాట్లాడుతూ అసైన్‌మెంట్ కమిటీకి ఎంతమంది దరఖాస్తు చేశారు, ఎంత మంది భూములు సాగు చేసుకుంటున్నారన్న వివరాలు పారదర్శకంగా తయారు చేయాలని సూచించారు.

పేద విద్యార్థులకు ఉచిత విద్య



పోస్టర్లు విడుదల చేస్తున్న దృశ్యం

ప్రశాంతి నిలయం: సంస్కృతి విద్యాసంస్థలు నిర్వహించే సాయిప్రూడెంట్ ద్వారా ప్రతిభా వంతులైన పేద విద్యార్థులకు ఉచితంగా ఇంజినీరింగ్ విద్యను అందివనున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ సెంథిల్ కుమార్ తెలిపారు. ఈనెల 8 సంస్కృతి స్కూల్ ఆఫ్ ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించే సాయిప్రూడెంట్ పరీక్షలకు సంబంధించి పోస్టర్లను మంగళవారం కళాశాల ప్రాంగణంలో ఆయన ఆవిష్కరించారు. వివరాలకు 9100074545 ,9100974528,9100974530 నంబర్లకు ఫోన్ చేయాలన్నారు.

నేటి నుంచి సమ్మేటివ్-1 పరీక్షలు

గాండ్లపెంట: మండల వ్యాప్తంగా ఉన్న ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో బుధవారం నుంచి 10వ తేదీ వరకు సమ్మేటివ్-1 పరీక్షలు నిర్వహించనున్నట్లు ఎంఈఓ క్రిష్టానాయక్ మంగళవారం తెలిపారు.

ఆలయానికి

రూ.2 లక్షల విరాళం

రామగిరి: చెన్నేకొత్తపల్లి మండలంలోని బసంపల్లిలో నూతనంగా నిర్మిస్తున్న ఆంజనేయ స్వామి ఆలయానికి ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి మంగళ వారం రూ.2 లక్షల విరాళాన్ని ప్రకటించారు. గిరిజనుల కోసం కమ్యూనిటీ భవనాన్ని మంజూరు చేయాలని సంఘం నాయకులు ఎమ్మెల్యేకు విన్నవించారు. రామగిరిలో బుధవారం ఉదయం పింఛన్ల పంపిణీకి ఎమ్మెల్యే హాజరవుతారని అధికారులు ఓ ప్రకటనలో తెలిపారు.

నవరత్నాలతో పేదల జీవితాల్లో వెలుగులు



సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి



సంక్షేమ పథకాలను తెలియజేస్తున్న ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి



రెడ్డివారిపల్లిలో సంక్షేమ లబ్ధిని వివరిస్తున్న ఎమ్మెల్యే సిద్దారెడ్డి

• ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

ధర్మవరం: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నవరత్నాల పేరుతో అందిస్తున్న సంక్షేమ పథకాలు పేదల జీవితాల్లో వెలుగులు నింపుతున్నాయని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ధర్మవరంలోని 20వ వార్డులో నిర్వహించిన గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. గడప గడపకూ తిరుగుతూ సంక్షేమ పథకాలపై ఆరా తీశారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సాంకేతిక తప్పిదాల కారణంగా నేతన్న నేస్తం, సామాజిక పింఛన్లు అందడం లేదని పలువురు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. సచివాలయ సిబ్బందితో మాట్లాడి పరిష్కరించారు. ఎమ్మెల్యే కేతిరెడ్డి మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలకూ సంక్షేమ పథకాలను అందిస్తున్న ఘనత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానిదేనన్నారు. చేనేతలు అధికంగా నివాసం ఉంటున్న 20వ వార్డులో అభివృద్ధి పనులను వేగవంతం చేసినట్లు తెలిపారు. అనంతరం సచివాలయాన్ని ఎమ్మెల్యే తనిఖీ చేశారు. పథకాలను పారదర్శకంగా అందించాలని వార్డు వలంటీర్లు, సచివాలయ సిబ్బందికి సూచించారు. చిన్నపాటి ఆరోపణ వచ్చినా ఉపేక్షించేదిలేదన్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ లింగం నిర్మల, వైస్‌చైర్మన్ పెణుజూరు నాగరాజు, డీఈ వన్నూర్‌స్వామి, వార్డు ఇన్‌చార్జ్ ఉడుముల రామచంద్ర పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమం జగనన్నతోనే సాధ్యం
ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి

నల్లమాడ: అభివృద్ధి, సంక్షేమం సీఎం వైఎస్ జగనన్నతోనే సాధ్యమని ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి అన్నారు. నల్లమాడ-2 గ్రామ సచివాలయ పరిధిలోని అరవవాండ్లపల్లి తండా, బాసంవారిపల్లి, ఎన్.కొడవాండ్లపల్లి గ్రామాల్లో మంగళవారం నిర్వహించిన గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ప్రతి ఇంటికీ వెళ్లి సంక్షేమ పథకాలతో ఆయా కుటుంబాలకు అందిన లబ్ధిని వివరించారు. పలు సమస్యలను అధికారుల సమక్షంలో అక్కడికక్కడే పరిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ శ్రమిస్తున్నారని తెలిపారు. పాదయాత్రలో ఇచ్చిన హామీలను మూడేళ్లలోనే 98శాతానికిపైగా నెరవేర్చారన్నారు. నల్లమాడ మండలానికి మొదటి విడతలో 4,500 పక్కాగృహాలు మంజూరు చేశామని, మరో 1,500 ఇళ్లు మంజూరు చేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. నియోజకవర్గవ్యాప్తంగా 193 చెరువులను కృష్ణా జలాలతో నింపడం, ఎన్.ఎనుమలవారిపల్లి వద్ద రిజర్వాయర్ నిర్మించి మండలంలోని ప్రతి ఎకరాకు సాగునీరందిస్తామన్నారు. గ్రామీణ లింక్ రోడ్లు, గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తున్నామని ఎమ్మెల్యే వివరించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి డీఎస్ కేశవరెడ్డి, ఎంపీపీ దుంగావత్ సునీతాబాయి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పొరకల రామాంజనేయులు, అంజినాయక్, ఎంపీటీసీ శివారెడ్డి, మాజీ సర్పంచ్ రంగలాల్ నాయక్, నాయకులు రాజునాయక్, ఎస్టీ సెల్ హిందూపురం పార్లమెంట్ అధ్యక్షుడు కుళ్లాయినాయక్, మండల అధ్యక్షుడు డీ.రమణానాయక్, సచివాలయ కన్వీనర్ డీసీ తిరుపాల్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ మాధవరెడ్డి, పెద్ద తిరుపాల్‌రెడ్డి, గోవిందరెడ్డి, రైతు సంఘం నాయకులు మాధవరెడ్డి, సోమశేఖర్‌రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, ఉత్తప్ప, గోవిందరెడ్డి పాల్గొన్నారు.

పేదల జీవన ప్రమాణాలు మెరుగు
ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి

ఎన్‌పీకుంట: సంక్షేమ పథకాలతో పేదల జీవన ప్రమాణం మెరుగై సుఖ సంతోషాలతో జీవిస్తున్నారని ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి అన్నారు. 'గడప గడపకూ మన ప్రభుత్వం' కార్యక్రమంలో భాగంగా రెడ్డివారిపల్లి, చినసానివారిపల్లి, చీమలచెరువుపల్లి, మండల కేంద్రంలోని పెడబల్లి బజారులో మంగళవారం ఆయన పార్టీనాయకులు, అధికారులతో కలిసి ఇంటింటా తిరిగి సంక్షేమ పథకాలపై ఆరా తీశారు. అవ్వా పింఛన్ అందుతోందా, అక్కా చేయూత డబ్బు జమఅయ్యాయా.. ఏం తల్లీ అమ్మఒడి డబ్బు పడ్డాయా అంటూ ఆప్యాయతతో పలకరించారు. సంక్షేమ పాలన అందిస్తున్న జగనన్న ప్రభుత్వానికి అన్నివర్గాల ప్రజలు అండగా ఉండాలని కోరారు. కాగా సీసీ రోడ్లు, విద్యుత్ స్తంభాలు, డ్రెయినేజీలు, సదరం సర్టిఫికెట్లు, పొజిషన్ సర్టిఫికెట్లు మంజూరు చేయించాలని పలువురు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా సమస్యలను పరిశీలించి పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. రెడ్డివారిపల్లి గ్రామంలో దివ్యాంగురాలు మౌలానీకి వైద్యసేవలు అందించడం కష్టంగా ఉందని కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేయగా ఎమ్మెల్యే రూ.10వేల ఆర్థిక సహాయం అందించారు. మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న పీహెచ్‌సీ పనులను ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి పరిశీలించారు. నాణ్యతా ప్రమాణాలు పాటించాలని ఆదేశించారు. ఎంపీపీ ఈటెరాము, సర్పంచ్ ఆంజినమ్మ, వైస్ ఎంపీపీ కేశవరెడ్డి, ఎంపీటీసీలు తిమ్మారెడ్డి, కొత్తరంగారెడ్డి, కోఆప్షన్ సభ్యుడు అబ్దుల్‌సుబహాన్, పార్టీ సీనియర్ నాయకులు రామచంద్రారెడ్డి, షామీర్‌బాషా, ఆర్‌బీకే చైర్మన్ ఆదినారాయణరెడ్డి, గ్రామ కన్వీనర్లు వెంకటేశ్వర్లు, రామక్రిష్ణ, సర్పంచు నాగమునీశ్వరనాయుడు, ఉపసర్పంచులు ఈశ్వర్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, వాటర్‌షెడ్ చైర్మన్ బయారెడ్డి, మార్కెట్‌యార్డ్ డైరెక్టర్ జయరామిరెడ్డి, మాజీ ఎంపీపీలు జి.పుల్లారెడ్డి, సోమిరెడ్డి, డీలర్ల సంఘం అధ్యక్షుడు లక్ష్మీనారాయణరెడ్డి, ఎంపీడీఓ ఆదినారాయణ, సుహేల్‌ఖాన్, లియాఖత్ పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో చేరిక



పార్టీకండువా కప్పి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

రామగిరి: చెన్నేకొత్తపల్లి మండలంలోని బసంపల్లికి చెందిన పది కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో మంగళవారం చేరాయి. గ్రామానికి చెందిన గొల్లప్పగారి పెద్ద శివయ్య, వేణుగోపాల్, అశోక్‌కుమార్, వంశీ, శివానంద, సుబ్రమణ్యం, కుమ్మరి శీన, కిరణ్, వెంకటేష్, నారాయణస్వామి, శ్రీరాములు, బయన్న, మహేష్, మల్లప్ప, వనిశెట్టి, నాగేంద్ర, ఓబలేష్, రామకృష్ణ తదితరులు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి సమక్షంలో పార్టీలోకి చేరారు. వారు మాట్లాడుతూ కొన్నేళ్లుగా టీడీపీ పనిచేస్తున్నా పరిటాల కుటుంబీకులు తమకు గుర్తింపునివ్వలేదన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి చేస్తున్న అభివృద్ధిని చూసి పార్టీలో చేరుతున్నామన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ



ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

ధర్మవరం: గిరిజన విద్యార్థి సంక్షేమ సంఘం రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్లను ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి మంగళవారం తన నివాసంలో ఆవిష్కరించారు. జీవీఎస్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దుంగావత్ బాలాజినాయక్, చంద్రనాయక్, మహేష్‌నాయక్, అనిల్ పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

• ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి



సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి

రామగిరి: పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి అన్నారు. మంగళవారం చెన్నేకొత్తపల్లి మండలం మేడాపురంలో అవ్వాతాత, అక్కచెల్లెమ్మలకు నూతనంగా మంజూరైన పింఛన్లు ఆయన పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బడుగు, బలహీన వర్గాలకోసం ఎన్నోసంక్షేమ పథకాలను చేపట్టారన్నారు. అంతేకాకుండా కులమత పార్టీలకతీతంగా అర్హులందరికీ అందించారన్నారు. గతంలో ఈ ప్రాంతంలో పరిటాల కుటుంబం మూడు దశాబ్దాలుగా ఎమ్మెల్యేలుగా, మంత్రులుగా పనిచేసినా ఏనాడూ ప్రజల బాగోగులు పట్టించుకోలేదన్నారు. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి రాగానే పేరూరు డ్యాంకు హంద్రీనీవా నీటితో నింపామన్నారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు. ఇళ్లవద్దకే వెళ్లి సంక్షేమ పథకాలు సక్రమంగా వర్తించేలా వలంటీర్ వ్యవస్థ పనిచేస్తోందన్నారు. ప్రస్తుతం మండలానికి 4,493 ఇళ్లను పేదలకు మంజూరు చేసినట్లు తెలిపారు. మండలంలో దేవరకొండ రిజర్వాయర్ నిర్మిస్తున్నట్లు తెలిపారు. బసంపల్లి, కనుముక్కల, పులేటిపల్లి, మేడాపురం, వెంకటాపురం పంచాయతీల్లోని గ్రామాల్లోని 20 వేల ఎకరాలకు సాగునీరు అందిస్తున్నట్లు తెలిపారు. ముందుగా సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు.

కనగానపల్లి: అవ్వాతాతలకు పింఛన్లు, అక్క చెల్లెమ్మలకు చేయూత కింద డబ్బు అందిస్తున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో ప్రతి ఇంటికీ పెద్ద కొడుకులా మారాడని ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి తెలిపారు. మండల కేంద్రంలో మంగళవారం సాయంత్రం జరిగిన సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ వైఎస్సార్ ఆసరా కింద ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛన్లు అందిస్తోందన్నారు. టీడీపీ ప్రభుత్వంలో కేవలం రూ. వెయ్యి అందించగా ప్రస్తుతం సీఎం జగన్ రూ.2,750 అందిస్తున్నారన్నారు. కనగానపల్లి మండలంలో కొత్తగా 265 పింఛన్లు మంజూరయ్యాయన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ పీవీ రమణ, ఎంపీడీఓ లక్ష్మీనారాయణ, ఎంపీపీ భాగ్యమ్మ, జెడ్పీటీసీ సభ్యుడు మారుతీప్రసాద్, డైరెక్టర్ ప్రభాకర్, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ అమరనాథరెడ్డి, నాయకులు నాగముని, సుధీర్‌రెడ్డి, పలువురు సర్పంచ్‌లు పాల్గొన్నారు.

విద్యార్థులు చదువులో రాణించాలి

రామగిరి: రామగిరి: విద్యార్థులు చదువులో రాణించి, పాఠశాలకు, తల్లిదండ్రులకు పేరుతీసుకురావాలని ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి తెలిపారు. మంగళవారం మండలంలోని మేడాపురంలోని జెడ్పీహెచ్ఎస్‌లో విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్యార్థులకోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారన్నారు. పథకాలను సద్వినియోగం చేసుకొని విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ, జెడ్పీటీసీ, సర్పంచ్‌లు అధికారులు పాల్గొన్నారు.

పేదరికం లేని సమాజమే జగనన్న ఆశయం

• పింఛన్ల పంపిణీలో ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి



పింఛన్ లబ్ధిదారులకు నగదు అందజేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి



నూతన పింఛన్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి

ఎన్‌పీకుంట: పేదరికం లేని సమాజ నిర్మాణమే సీఎం వైఎస్ జగన్ ఆశయమని ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి అన్నారు. మండలంలో నూతనంగా పింఛన్లు మంజూరైన 209 మందికి స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని లబ్ధిదారులకు రూ.2,750 చొప్పున నగదు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సంక్షేమ పథకాల అమలు చూసి ఓర్చుకోలేని దుష్టచతుష్టయం, పచ్చమీడియా చేస్తున్న ఆరోపణలు నమ్మరాదని సూచించారు. ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి ఇచ్చిన మాట ప్రకారం దశలవారీగా పింఛన్ పెంచారన్నారు. ఈ నెల నుంచి రూ.2,750 పంపిణీ చేస్తున్నట్లు వివరించారు. మండల వ్యాప్తంగా 4750 మందికి రూ.1,06,70,750 నగదును అందిస్తున్నదని వివరించారు. కార్యక్రమంలో ఎంపీపీ ఈటెరాము, ఎంపీడీఓ ఆదినారాయణ, వైస్ఎంపీపీ కేశవరెడ్డి, సర్పంచ్ ఆంజినమ్మ, ఎంపీటీసీ తిమ్మారెడ్డి, కోఆప్షన్ సభ్యుడు సుబహాన్ తదితరులు పాల్గొన్నారు.

కులమతాలకు అతీతంగా సంక్షేమ పథకాలు
ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి

నల్లమాడ: కులమతాలు, రాజకీయాలకు అతీతంగా సీఎం వైఎస్ జగన్ నాయకత్వంలోని వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి అన్నారు. కొత్తగా మంజూరైన 256 పింఛన్లను మంగళవారం ఆయన ఎంపీడీఓ కార్యాలయంలో లబ్ధిదారులకు అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ జగన్ పాలనపై ప్రజలు ఎంతో సంతృప్తిగా ఉన్నారని, వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ గాలికి సైకిల్ కొట్టుకుపోవడం ఖాయమన్నారు. రెండోసారి కూడా సీఎంగా జగన్‌ను ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. టీడీపీ హయాంలో పింఛన్‌లు, రేషన్‌కార్డులు, పక్కాగృహాలను జన్మభూమి కమిటీ సభ్యులు అమ్ముకొని జేబులు నింపుకున్నారని ఆరోపించారు. పింఛన్‌కు అర్హులైన వారు గ్రామ సచివాలయంలో దరఖాస్తు చేసుకుంటే ప్రతి ఆరు నెలలకోమారు కొత్త పింఛన్లు మంజూరు చేస్తారన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ దుంగావత్ సునీతాబాయి, వైస్ ఎంపీపీ కే.సూర్యనారాయణ, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పొరకల రామాంజనేయులు, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి టీడీ కేశవరెడ్డి, మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి ఎస్‌హెచ్ బాషా, బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు పొరకల రమణ, ఎస్టీ సెల్ హిందూపురం పార్లమెంట్ అధ్యక్షులు కుళ్లాయినాయక్, అంజినాయక్ తదితరులు పాల్గొన్నారు.

బెంగుళూరుకు వెళ్లి పింఛన్..



ఓడీ చెరువు: వేమారెడ్డిపల్లికి చెందిన దేరంగుల నారాయణ రోడ్డు ప్రమాదంలో గాయపడి బెంగళూరులోని ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొంది బంధువుల ఇంటిలో విశ్రాంతి తీసుకుంటున్నాడు. గ్రామ వలంటీర్ రమేష్ మంగళవారం బెంగళూరుకు వెళ్లి నారాయణకు పెంచిన పింఛన్ సొమ్ము రూ.2,750 అందజేశారు.

ముగిసిన ముక్కోటి ఏకదాశి వేడుకలు

ధర్మవరం అర్బన్: వైకుంఠ ఏకాదశి వేడుకలు మంగళవారం ఘనంగా ముగిశాయి. పట్టణంలోని శ్రీనివాసనగర్‌లో శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి కల్యాణోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. లక్ష్మీచెన్నకేశవస్వామి ఆలయంలో స్వామివారిని గరుడ వాహనంపై ఉంచి ఊరేగించారు.

ఆశ్రమానికి 16 క్వింటాళ్ల బియ్యం వితరణ



బియ్యం అందజేస్తున్న దృశ్యం

అమడగూరు: గాజులపల్లి సమీపంలో శ్రీ మాతృశ్రీ వృద్ధాశ్రమానికి గాండ్లపెంట మండలం వైఎస్సార్‌సీపీ కన్వీనర్ పోరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి 16 క్వింటాళ్ల బియ్యాన్ని వితరణ చేశారు. ఈమేరకు మంగళవారం ఆశ్రమ నిర్వాహకురాలు అరుణ జ్యోతికి బియ్యాన్ని అందజేశారు.

హాకీ జట్టుకు ఎంపిక

కొత్తచెరువు: తూర్పు గోదావరి జిల్లాలో త్వరలో జరిగే జిల్లా హాకీ పోటీల్లో పాల్గొనే ఉమ్మడి అనంతపురం జట్టుకు కొత్తచెరువు బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు వ్యాయామ ఉపాధ్యాయుడు ప్రభాకర్ తెలిపారు. అండర్-14 విభాగంలో 9వ తరగతి విద్యార్థి మహేంద్ర, సాధిక్‌వలి, 7వతరగతి విద్యార్థి సాధిక్‌వలి, అండర్ 17 విభాగంలో 9వ తరగతి విద్యార్థి శివానందం ఎంపికయ్యారు.

బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడిగా రమణ



నల్లమాడ: వైఎస్సార్ సీపీ శ్రీసత్యసాయి జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడిగా నల్లమాడకు చెందిన సీనియర్ నాయకుడు, ఈడిగ గౌడ సామాజిక వర్గానికి చెందిన పొరకల రమణను నియమించినట్లు పార్టీ రాష్ట్ర కార్యదర్శి డీఎస్ కేశవరెడ్డి తెలిపారు.

సావిత్రిబాయి పూలే అడుగుజాడల్లో నడవాలి



బుక్కపట్నంలో సావిత్రిబాయిపూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

అమడగూరు/ ఎన్‌పీకుంట/ పుట్టపర్తి/రామగిరి: తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతిని బుధవారం ధర్మవరం, కదిరి, పుట్టపర్తి, రాప్తాడు నియోజకవర్గాల్లో ఘనంగా నిర్వహించారు. సావిత్రిబాయి పూలే విద్యారంగానికి చేసిన సేవలను కొనియాడారు. ఎన్‌పీకుంట ఎమ్మార్సీ కార్యాలయంలో వైఎస్సార్‌టీఎఫ్ నాయకులు గంగాధర్‌రెడ్డి, వెంకటరామిరెడ్డి, ఎంఈఓ గోపాల్‌నాయక్ ఆధ్వర్యంలో మహిళా ఉపాధ్యాయులను సన్మానించారు. బుక్కపట్నం సత్యసాయి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో, ముదిగుబ్బ మండలం సంకేపల్లి పాఠశాలలో, అమడగూరులోని మస్తాన్ రెడ్డి ఉన్నత పాఠశాలలో, నసనకోటలో ఏపీఆర్ఎస్ బీసీ (బాలికల) పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు నిర్వహించారు.

పదోన్నతిపై వెళ్తున్న అధికారికి సన్మానం

పుట్టపర్తి టౌన్: పుట్టపర్తి కలెక్టరేట్‌లో స్పందన తహసీల్దార్‌గా పనిచేస్తూ పీలేరు హెచ్ఎన్ఎస్ఎస్ డిప్యూటీ కలెక్టర్‌గా పదోన్నతిపై వెళ్తున్న గోపాలకృష్ణను డీఆర్‌ఓ కొండయ్య సిబ్బంది సన్మానించారు.

మద్దెలచెరువు సూరికి ఘన నివాళి



మద్దెలచెరువు సూరికి నివాళులర్పిస్తున్న ప్రజాప్రతినిధులు, కుటుంబ సభ్యులు, నాయకులు

కనగానపల్లి: మద్దెలచెరువు సూరి అలియాస్ గంగుల సూర్యనారాయణరెడ్డికి అభిమానులు, కుటుంబ సభ్యులు నివాళులర్పించారు. మంగళవారం మద్దెలచెరువులో సూరి వర్ధంతి నిర్వహించారు. పలువురు ప్రజాప్రతినిధులు, చుట్టుపక్కల మండలాల ప్రజలు, నాయకులు, కార్యకర్తలు సూరి ఘాట్ వద్దకు వచ్చి, పుష్పగుచ్ఛాలు ఉంచి నివాళులర్పించారు. పలువురు నాయకులు, అభిమానులు సూరి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు మారుతీప్రసాద్, ఎంపీపీ కుంపటి భాగ్యమ్మ, వైఎస్సార్‌సీపీ మండల నాయకులు కన్వీనర్ అమరనాథరెడ్డి, నాగముని, సుధీర్‌రెడ్డి, డైరెక్టర్ ప్రభాకర్, ఎంపీటీసీ కృష్ణారెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

నేడు వైఎస్సార్ పింఛన్ల కానుక వారోత్సవాలు

అమడగూరు: మండలంలోని చౌడేశ్వరీ కల్యాణమండపంలో బుధవారం ఉదయం 11 గంటలకు వైఎస్సార్ పింఛన్ల కానుక వారోత్సవాలు, జగనన్న హౌసింగ్ వారోత్సవాలను నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ నసీమా మంగళవారం తెలిపారు. ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేస్తారని తెలిపారు. రూ.2500నుంచి రూ.2,750కు పెంచిన పింఛన్లను ఎమ్మెల్యే పంపిణీ చేస్తారని, పింఛన్‌దారులు, ఇళ్లు మంజూరైన వారు పాల్గొనాలని కోరారు.

ఓడీ చెరువు: తహసీల్దార్ కార్యాలయం వద్ద ఉదయం 9.30 గంటలకు పింఛన్‌దారులతో సమావేశం ఏర్పాటు చేసినట్లు ఎంపీడీఓ పోలప్ప, వైఎస్సార్‌సీపీ టౌన్ కన్వీనర్ కోళ్ల కృష్ణారెడ్డి తెలిపారు. ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి హాజరై పెంచిన పింఛన్లు అందజేస్తారన్నారు.

తలుపుల: ఐకేపీ కార్యాలయంలో నూతన పింఛన్లను బుధవారం మధ్యాహ్నం 3 గంటలకు ఎమ్మెల్యే సిద్దారెడ్డి పంపిణీ చేయనున్నట్లు ఎంపీపీ రఫినాయక్,ఎంపీడీఓ రామానాయక్ తెలిపారు.

రేపు పింఛన్ దారులతో సమావేశం

పుట్టపర్తి: పెంచిన పింఛన్లను ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి గురువారం ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో పంపిణీ చేయనున్నట్లు బుక్కపట్నం ఎంపీడీఓ శ్రీనివాసులు మంగళవారం తెలిపారు.

ట్యాబ్‌లు, పింఛన్ల పంపిణీ

పుట్టపర్తి అర్బన్: చెర్లోపల్లి గ్రామ పంచాయతీలో మండల ఉపాధ్యక్షుడు హనుమంతరెడ్డి మంగళవారం 15 మందికి పింఛన్లు, ప్రాథమికోన్నత పాఠశాలలో 19 మందికి ట్యాబ్‌లు అందజేశారు. తిప్పారెడ్డి, నాగరాజు, బయపరెడ్డి, స్కూల్ కమిటీ చైర్మన్ జయక్రిష్ణ, హెచ్ఎం క్రిష్ణమూర్తి పాల్గొన్నారు.

కదిరి టౌన్: 10వ వార్డులో కొత్త పింఛన్ దారులకు కౌన్సిలర్ కెఎస్ దిల్దాదున్నీషా నగదు అందజేశారు.

అమడగూరు: గుండువారిపల్లి సమీపంలో ఉన్న కస్తూర్బా పాఠశాల విద్యార్థినులకు ఎంపీపీ ప్రసాద్ రెడ్డి, వైఎస్సార్‌సీపీ కన్వీనర్ సూర్యనారాయణరెడ్డి, శివశంకర్‌రెడ్డి (జెడ్పీటీసీ భర్త), సర్పంచ్ మోహన్‌రెడ్డి, ఎంపీటీసీ లక్ష్మీదేవి, ప్రత్యేకాధికారి అంబిక బుధవారం ట్యాబ్‌లు పంపిణీ చేశారు.

బత్తలపల్లి: మహాత్మాగాంధీ జ్యోతిరావ్ పూలే బాలుర పాఠశాలలో 79 మందికి, రామాపురం ఉన్నత పాఠశాలలో 29 మంది విద్యార్థులకు ఎంపీపీ గుర్రం వనజ, జెడ్పీటీసీ కోటి సుధ ట్యాబ్‌లు పంపిణీ చేశారు. సర్పంచు సరస్వతి, బండి రాములమ్మ పాల్గొన్నారు.

తాడిమర్రి: కొత్తగా పింఛన్లు మంజూరైన 21 మందికి పెదకోట్లలోని సచివాలయంలో ఎంపీపీ పాటిల్ భువనేశ్వర్‌రెడ్డి పింఛన్ల మొత్తం అందజేశారు. సర్పంచ్ వెంకటవరద, రాజేంద్ర, రామన్న, క్రిష్టారెడ్డి, అశ్వర్థరెడ్డి పాల్గొన్నారు.